REGD No. H 18

విడిప్రతి 0-25 పై.

20-5-66 శుక్రవారం

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 38 ]  సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి  [ సంచిక 20

## జిల్లా పంచాయతీ ఛేంబర్

### —అధ్యక్షునిమీద అవిశ్వాసం

నెల్లూరుజిల్లా పంచాయతీ ఛేంబర్ అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలు రెడ్డిమీద తమకు విశ్వాసం లేదని; ఆ విషయం చర్చించుటకు ఛేంబర్ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందని కోరుతూ 16 మంది సభ్యులు నోటీసు ఇచ్చినట్లు తెలుస్తున్నది. —వివరాలు 6 వ పేజీలో

# రాష్ట్ర రాజకీయాలలో శ్రీ ఏ. సి. పాత్ర

## సంజీవయ్యతో ఏ.సి.కలయిక కడకు ప్రదర్శన ప్రహసనమేనా!

## బ్రహ్మానందరెడ్డి–సంజీవరెడ్డిగారలమధ్య తీవ్రమైన అఘాతం?

## విచిత్రమైనమార్పులు, ఆసక్తిజనకమైన పరిణామాలు సంభవం

(మా రాజకీయ పరిశీలకుడు)

రాష్ట్రరాజకీయాలలో శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి పాత్ర ఏమిటి? అనేది ఆంధ్రలో ముఖ్యంగా ప్రతిఒక్కరినోట వినబడు తున్నప్రశ్న. దీనికితోడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ నీలం సంజీవరెడ్డిగార్లమధ్య సంబంధంఏమిటి? సంజీవరెడ్డి - ఏ. సి. సుబ్బారెడ్డిగారలమధ్య సంబంధంఏమిటి? అనేదికూడా ఆలోచింపబడుతున్న, వూహింపబడుతున్న విషయాలు.

ఇలాంటిప్రశ్నలకు సమాధానాలు ఆయా సంఘటనలనుబట్టి, పరిస్థితులనుబట్టి, వార్తామార్గాలనుబట్టి వూహించవలసిందే, నమ్మవలసిందేకాని; ఆయా వ్యక్తుల నుండి సరాసరి ఆధారాలులభించవు. ఊహాగానాలలో వాస్తవంగా రుజువయ్యేవివుంటాయి; అవాస్తవికాలుకొన్ని దొర్లుతుంటాయి. ఆ పరిధులలోనిదే ఈ రాజకీయపరిశీలకుని సమీక్షకూడా. అయితే ఇది విశ్వసనీయమైన వర్గాలనుండితెలిసిన వర్తమానమని మాత్రం చెప్తున్నాము.

సంజీవయ్య-ఏ. సి. సుబ్బారెడ్డిగారలు మొదటిసారి హైదరాబాదులో కలసుకు



న్నపుడు ఇది తెగింపా? బెదరింపా? అని సంశయించాము. రెండు నెలలతర్వాత ఈనాడు పరిశీలిస్తే అది కేవలం బెదరింపే ననుకోవలసివస్తున్నది. హైదరాబాదులో 'బ్రేక్‌ఫాస్టు', ఢిల్లీలో 'డిన్నర్ పార్టీ' తర్వాత సంజీవయ్య – ఏ. సి. లు ఏకమైపోయారనే అనుకున్నారు. దాన్నిబట్టి ఆంధ్రలో వ్యక్తుల, వర్గాల పునర్‌వర్గీకరణలు, పునర్వ్యవస్థీకరణలుకూడా ప్రారంభమయ్యాయి. కాని యీనాడుచూస్తేఅదంతా తల్లక్రిందులైపోయింది. ఏ. సి. ఏసీగానే వున్నారు. సంజీవయ్య సంజీవయ్యగానే వుండిపోయారు. రఘురామయ్య ఏమైపోయ్యాడో మనకు తెలియదుగాని; ఇకయిరువురిమధ్యమాత్రం సఖ్యతకు అవకాశం లేనట్లే తోస్తున్నది.

ఆమధ్య సంజీవయ్యగారి అభిమాని ఒకరు, వారు ఏ. సి. కౌగిలిలో చిక్కుకుంటున్నందుకు తన విచారాన్ని తెలియజేస్తూ బొబ్బవ్రాయగా, దానికి సంజీవయ్యగారినుండి మొన్నిమధ్య జవాబువచ్చిందట- ఏ. సి. తో సఖ్యతాలేదు, గిఖ్యతాలేదు అనే భావం స్ఫురించేదోరణిలో. ఇటీవల ఒకరు ఢిల్లీలో సంజీవయ్యగారినికలుసుకొని ఆంధ్ర రాజకీయాలనుగూర్చి చర్చించినపుడు, ఏ. సి. తో జరిగిన ప్రహసనానికి ఎంతగానో నొచ్చుకున్నాడట. వీటన్నిటినిబట్టి ఏ. సి.–సంజీవయ్యల సమైక్యతాధ్యాయానికి మంగళం పాడబడినట్లే గట్టిగా నమ్మవచ్చు. మొత్తానికి వీరిద్దరికలయిక కడకు ప్రదర్శనవు ప్రహసనంగానే ముగిసింది! ఈ చదరంగంలో ఏ. సి. యే లాభపడ్డాడు; అమాయకుడు, సహృదయుడైన సంజీవయ్య అపహాస్యుడయ్యాడనడం —కొరవ 6 వ పేజీలో

## శ్రీ సంజీవరెడ్డి జన్మదినం

### —ఇందులోనూ రాజకీయాలు?

తన జన్మదినాన్ని వెంకటేశ్వరుని సాన్నిధ్యంలో గడిపే సాంప్రదాయం ప్రకారం శ్రీ నీలం సంజీవరెడ్డిగారు 18 తేది నెల్లూరుమీదుగా కారులో తిరుపతికి పోయారు. వారితోటి విద్యామంత్రి శ్రీ బల రామరెడ్డిగారుకూడా వుండినారట.

సంజీవరెడ్డిగారి జన్మదినంరోజు రాష్ట్రంలోని మంత్రులు, నాయకులంతాకూడా తిరుపతికొండకు చేరడం అలవాటు. ఏడుకొండలవాని అనుగ్రహంకొరకు యెట్లా పోతారో, సంజీవరెడ్డిగారి అభిమానం పొందదలచినవారుకూడా అట్లనే మే 19 తేది తిరుమలైకు చేరుతుంటారు. పూలమాలలువేసేవారు, నూత్నవస్త్రాలు బహూకరించేవారు, శుభాకాంక్షలు అందజేసేవారూ, కోలాహలంగా వుంటుంది.



ఎప్పుడూ భగవత్ భక్తులతో నిండివుండే తిరుపతికొండ, ఆరోజుమాత్రం కాంగ్రెస్ భక్తులతో కిటకిటలాడుతుంది. కాను ఎవరి —కొరవ 12 వ పేజీలో

## ఆఫీసు మార్పు గమనించండి

దీ కెనరా బ్యాంకింగ్ కార్పొరేషన్ లి.,

రిజిష్టర్డు ఆఫీసు :
ఉడిపి.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసు :
మంగుళూరు.

## నెల్లూరు బ్రాంచి ఆఫీసు

అనుదినమూ పెరుగుతున్న ఖాతాదారులకు అనువుగా సేవచేసేందుకుగాను 1966 మే నెల 21 తేది శనివారం నుండి నెల్లూరు ట్రంకురోడ్డు సమీపములోని

**నెం. 16/526 రు కాశికాలవారి అగ్రహారంలో**

యం. బి. టి. లారీ కంపెనీకి ఎదురుగావుండే విశాలమైన నూతన భవనంలోకి మా బ్యాంకు ఆఫీసు మార్చబడునని మా గౌరవనీయ ఖాతాదారులందరు గమనింప ప్రార్థన

అన్ని సమయాల్లో మీకు తగిన సహకారాన్నిచ్చే....

**కె. జె. రెడ్డి,** ఎం. ఎ., బి. కామ్., సి. ఎ. ఐ. బి. బి.,

ఏజంటు.

నెల్లూరు జిల్లాకాంగ్రెస్ అధ్యక్షత

## నిజమైన సభ్యులుకోరితే దిగిపోతాను

### తాటాకుచప్పుళ్లకు జంకేదిలేదని శ్రీ చంద్రశేఖరరెడ్డి

17 తేది జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు, జిల్లాపరిషత్తు ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి కందుకూరు తాలూకాలో రెండు సభల్లో వుపన్యసించారు. జిల్లారాజకీయాలను ప్రస్తావించారు. గట్టిగానే మాట్లాడారు. జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడుగా తనపై అవిశ్వాసం ప్రకటించుటకు జరుగుతున్న కృషినిగూర్చి వారిలా అన్నారు-

''జిల్లాకాంగ్రెస్ అధ్యక్షతనుండి నన్ను తొలగించాలని కొందరుప్రయత్నిస్తున్నారు. నన్ను దించాలనే దుశ్చింతతో జిల్లాకాంగ్రెస్ సభ్యులుకాని వారిచేతకూడా సంతకాలు చేయించారు. నిన్న మొన్న కాంగ్రెస్‌లో చేరినవారుకూడా వారి బోగస్ జాబితాలో మెంబర్లట. జిల్లాకాంగ్రెస్ సభ్యులఎన్నిక జరిగి దాదాపు మూడేళ్లయింది. అప్పటికి చిరు చేవ్రాలు చేయించిన వారిలో కొందరు కాంగ్రెస్‌లో చేరనైనాలేదు. నిజమైన సభ్యులుకోరే పక్షంలో నేనుదిగి పోవుటకు సిద్ధంగావున్నాను. కాని ఇటువంటి తాటాకు చప్పుళ్లకుమాత్రం జంకేదిలేదు. ప్రజా



స్వామ్య పరిరక్షణకు అందరి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఇతరులను పడగొట్టడానికి నన్ను ఉపయోగించిన వారుకొంచి, నన్నుకూడా పడగొట్టుటకు ప్రయత్నించగా, నేను ముందుగానే మేల్కొన్నాను. కాంగ్రెస్ అభ్యర్థులను పడగొట్టే ప్రయత్నం అప్పుడే కొందరు పెద్దలు ప్రారంభించినట్లుంది. దీన్ని సహించడానికి వీలులేదు.''

కందుకూరుతాలూకా రామాయపట్నం, సింగరాయకొండ గ్రామాలలో శ్రావెరి అభివృద్ధి సభ్యుడు, ఉలవపాడు సమితి అనధికార అధ్యక్షుడైన శ్రీ బత్తుల సుందర రామరెడ్డి ఈ సభలను ఏర్పాటు చేశాడు. చంద్రశేఖరరెడ్డిగారి పైమాటలు సింగరాయకొండ సభలోనివి. చంద్రశేఖరరెడ్డిగారితో పాటు, ముగ్గురు సమితి అధ్యక్షులు-శ్రీని —కొరవ 12 వ పేజీలో

Grams: EXCELLENCY

Phone: 417 P P.
Post Box No. 55·

# D. RAMACHANDRA RAO

STOCKIST

## ANDHRA CEMENT

**[DURGA BRAND]**

Nellore District Distributors

For

*The National Engineering Company*
*(Madras) Private Ltd.,*

## HINDUSTAN ELECTRIC MOTORS

Swiss Make with Indian Colloboration

And

ALL ITS VARIETIES OF MOTORS
WITH HIGH AND LOW POWER
ARE AVAILABLE WITH US.

10/129 SANTHAPET - NELLORE

